స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు



























సాహో సమరయోధులారా..

సమరయోధుల పోరాట బలం.. అమర వీరుల త్యాగఫలం.. బ్రిటిష్ పాలకులపై ఘన విజయం.. సామ్రాజ్యవాద సంకెళ్ల నుంచి భరతమాతకు విముక్తి కలిగిన తరుణం.. మన స్వాతంత్ర్య దినం. స్వేచ్ఛా పోరాటంలో.. గర్జించిన కంఠాలకు.. కణకణమండిన కళ్లకు.. బిగించిన పిడికిళ్లకు.. రక్తం చిందించిన దేహాలకు.. అలుపెరగని పోరు సల్పి అశువులు బాసిన యోధులకు 'సాక్షి' సలాం. గన్ను గురిపెట్టినా వెన్ను చూపకుండా గర్జిస్తూ ముందుకు దూకిన కొదమ సింహాలు, తెల్లదొరల దాష్టీకంపై కలం ఝులిపించిన వీరులకు జిల్లాలో కొదవలేదు. పౌరుష ప్రతాపాలకు పెట్టింది పేరైన ప్రకాశం జిల్లాలో సాగిన ఉద్యమాలు స్వాతంత్ర్య సమరంలో తెలుగోడి సత్తాను దేశానికి చాటిచెప్పాయి. ఈ గడ్డ నాటి స్వాతంత్ర్య పోరాటంలో దేశానికే మార్గనిర్దేశం చేసింది. గురువారం పంద్రాగస్టు సందర్భంగా స్వాతంత్ర్య సమర యోధులపై ప్రత్యేక కథనం..

– సాక్షి ప్రతినిధి, ఒంగోలు/ కనిగిరి రూరల్/మార్కాపురం/పెద్దదోర్నాల

తెల్లోళ్లను తెగనరికిన ఉయ్యాలవాడ

బ్రిటీష్ పాలకులపై తిరుగుబాటు చేసి తొలి స్వాతంత్ర్య సమరయోధుడుగా చరిత్రకెక్కిన ఉయ్యాలవాడ నరసింహారెడ్డి పోరాట పటిమకు గిద్దలూరు మండలం కొత్తకోటలోని ఫిరంగి నేటికీ నిదర్శనంగా నిలుస్తోంది. భూమి శిస్తును నేరుగా తమకే చెల్లించాలని బ్రిటిష్ పాలకులు హుకుం జారీ చేసినా.. సీమ ప్రజలు మాత్రం పాలెగాడు జయరామిరెడ్డి దత్త పుత్రుడైన నరసింహారెడ్డికి శిస్తు చెల్లించడం మొదలుపెట్టారు. తమ ఆదేశాలను ధిక్కరించారన్న కారణంతో నరసింహారెడ్డిని బ్రిటిష్ ప్రభుత్వం వెంటాడింది. శిస్తు వసూలు కోసం ఉయ్యాలవాడకు వచ్చిన ఓ అధికారి అనుచితంగా ప్రవర్తించడంతో అతడి తలను నరసింహారెడ్డి తెగనరికారు. కొత్తకోట సమీపంలోని అడవుల్లో జయరామిరెడ్డి నిర్మించిన కోటలో ఉంటూ బ్రిటిష్ సైన్యాన్ని ముప్పతిప్పలు పెట్టారు. ఈ క్రమంలోనే వంట మనిషి ఇచ్చిన సమాచారంతో నరసింహారెడ్డిని బంధించిన బ్రిటీష్ సైన్యం 1847 ఫిబ్రవరి 22వ తేదీన కర్నూలు జిల్లా కోవెలకుంట్లలో గల జుర్రేటి ఒడ్డున రెండు వేల మంది ప్రజల సమక్షంలో ఉరి తీశారు. కొత్తకోట బురుజు, ఫిరంగి నరసింహారెడ్డి పౌరుషానికి ప్రతీకగా నిలిచిపోయాయి.


ఉయ్యాలవాడ నరసింహారెడ్డి


కొత్తకోట వద్ద ఉన్న ఫిరంగి..

ఎగసిన ఉద్యమ కెరటం వీరారెడ్డి

తెల్లదొరల దాస్యశృంఖలాల నుంచి భరతమాతకు విముక్తి కల్పించే పోరాటంలో త్యాగాలు చేసిన వారిలో కైపు వీరారెడ్డి ఒకరు. భూస్వామ్య కుంటుంబానికి చెందిన ఈయన అయిన వారిని వదిలేసి, యావదాస్తిని ఉద్యమం కోసం ఖర్చు చేశారు. ఉమ్మడి మద్రాసు రాష్ట్రంలోని నెల్లూరు జిల్లా, పొదిలి తాలూకా మునగపాడు గ్రామంలో 1909 జనవరి 7వ తేదీన కైపు వెంకటపతిరెడ్డి, కోటమ్మ దంపతులకు వీరారెడ్డి జన్మించారు. స్వాతంత్ర్య ఉద్యమం వైపు ఆకర్షితులు కావడంతో ఉన్నత చదువులకు వీరారెడ్డి దూరమయ్యారు. తండ్రితో కలిసి చుట్టు పక్కల గ్రామాలకు గుర్రంపై వెళ్లి పంచాయతీలు నిర్వహిస్తూ ప్రజలకు చేరువయ్యారు. క్విట్ ఇండియా ఉద్యమంలో పాల్గొనడంతో 1941 జనవరిలో అరెస్ట్ అయ్యారు. పొదిలి, కందుకూరు, నెల్లూరు, బళ్లారి సెంట్రల్ జైల్లో శిక్ష అనుభవించారు. జైలు నుంచి మూడు నెలల తర్వాత విడుదలైన వీరారెడ్డి ఊరూరా గ్రామసభలు నిర్వహించి హరికథలు, బుర్రకథల ద్వారా ప్రజలను చైతన్యవంతులను చేసి స్వాతంత్ర్య పోరాటంలో భాగస్వాములను చేశారు.

మన్యం పులులు హనుమంతు, బయ్యన్న

స్వాతంత్ర్య ఉద్యమంలో పెద్దదోర్నాల మండలం పెద్దచేమకు చెందిన కుడుముల పెద్ద బయన్న(పెద్ద బైలోడు), పూర్వ కర్నూలు జిల్లా కొత్తపల్లికి చెందిన హనుమంతప్ప సాగించిన పోరాటం సమస్త గిరిజనులకు స్ఫూర్తిగా నిలుస్తోంది. బ్రిటిష్ పాలకులు అటవీ సంపదను కొల్లగొడుతూ, చెంచు మహిళలపై అఘాయిత్యాలకు పాల్పడటాన్ని పెద్ద బయన్న సహించలేకపోయారు. తుమ్మలబైలు గ్రామాన్ని స్థావరంగా చేసుకుని బ్రిటీష్ సైన్యానికి వ్యతిరేకంగా పోరాడారు. ఈ క్రమంలో ఆంగ్లేయులు తుమ్మలబైలుకు చేరుకుని చెంచులపై కాల్పులకు తెగబడ్డారు. తన కోసం అమాయక చెంచులను చంపడాన్ని చూసి తట్టుకోలేక పెద్దబయన్న లొంగిపోవడంతో అక్కడే ఓ చెట్టుకు కట్టేసి 1938 ఏప్రిల్ 25న కాల్చిచంపారు.

● పెద్ద బయ్యన్న పోరాటం సాగిస్తున్న సమయంలోనే పూర్వ కర్నూలు జిల్లాలోని కొత్తపల్లిలో చెంచు యువకుడు హనుమంతప్ప కూడా ఉద్యమ బాట పట్టాడు. మెట్రిక్యులేషన్ చదివిన హనుమంతప్ప బ్రిటిష్ వారిని తరిమిట్టేందుకు చెంచులను సమీకరించి దళాలను సిద్ధం చేశాడు. ఈ క్రమంలోనే పెద్దబయన్నతో చేతులు కలిపాడు. హనుమంతప్పను కూడా బ్రిటీష్ సైన్యం 1938 ఏప్రిల్ 25న చెట్టుకు కట్టి తూటాల వర్షం కురిపించింది. ఈ విప్లవ వీరుల గురించి సాహితీ సుధా ఫౌండేషన్ వారు తెలుగు రాష్ట్రాల్లో గిరిజన ఉద్యమాలు పుస్తకంలో ప్రస్తావించారు.


తుమ్మలబైలులో ఏర్పాటు చేసిన మన్యం వీరుల విగ్రహాలు


కుడుముల పెద్ద బయ్యన్న(ఫైల్)


హనుమంతప్ప (ఫైల్)

ఆజాదీకా అమృత్ మహోత్సవ్‌లో అరుదైన గౌరవం

బ్రిటీష్ వారిపై పోరాటం చేసిన ఆదివాసీల చరిత్రను భారత ప్రభుత్వం గుర్తించింది. మద్రాస్ లైబ్రరీలో లభించిన ఆధారాలతో శ్రీశైలం ఐటీడీఏ అధికారులు నల్లమలకు చెందిన ఆదివాసీలు పెద్దబయ్యన్న, హనుమంతప్ప స్వాతంత్ర్య పోరాటం గురించి కేంద్రానికి నివేదించారు. దీంతో స్పందించిన కేంద్ర ప్రభుత్వం ఆజాదీకా అమృత్ మహోత్సవ్‌లో భాగంగా తుమ్మలుబైలులో ఇద్దరి విగ్రహాలు ఏర్పాటు చేయాలని నిర్ణయించింది. గత వైఎస్సార్ సీపీ ప్రభుత్వంలో అప్పటి రాష్ట్ర గిరిజన సంక్షేమ శాఖ మంత్రి పీడిక రాజన్నదొర, మున్సిపల్ శాఖ మంత్రి డాక్టర్ ఆదిమూలపు సురేష్ గిరిజన వీరుల విగ్రహాలు ఆవిష్కరించారు.

దాష్టీకాలపై కలమెత్తిన ఓరుగంటి

స్వాతంత్ర్య ఉద్యమంలో పశ్చిమ ప్రకాశానికి ఒక పేజీ ఉంది. మహనీయుల బాటలో నడిచిన వారిలో ఓరుగంటి వెంకట రమణయ్య ఒకరు. మాటల్లో మృదుత్వం, కళ్లలో కార్యదీక్ష, కలంలో నిజాయితీ ఉట్టిపడే వ్యక్తి మార్కాపురం ప్రాంత మొదటి జర్నలిస్టు ఓరు గంటి వెంకట రమణయ్య. స్వాతంత్ర్యోద్యమంలో తన వంతు కర్తవ్యం నిర్వహించారు. 1917జూలై 1న మార్కాపురం పట్టణంలో జన్మించిన రమణయ్య 1932లో గాంధీజీ పిలుపు మేరకు విదేశీ వస్తు బహిష్కరణ, పికెటింగ్, సత్యాగ్రహ కార్యక్రమాల్లో పాల్గొన్నారు. స్వరాజ్య సముపార్జనలో భాగంగా రాజకీయ పాఠశాలలో పాల్గొని అయ్యదేవర కాళేశ్వరరావు, కొండా వెంకటప్పయ్య పిలుపు మేరకు అనేక కార్యక్రమాలు చేపట్టారు. స్వాతంత్ర్య సమరం ఉవ్వెత్తున ఎగసి పడుతున్న రోజుల్లో ఆయన పోలీసు నిర్బంధాన్ని ఎదుర్కొని సత్యాగ్రహంలో పాల్గొన్నారు. ఇదే సమయంలో పలు పత్రికలకు రచనలు చేశారు. పత్రికలపై బ్రిటీష్ ప్రభుత్వం నిషేధం విధించిన సందర్భంలో పత్రిక ప్రతులను ఆయన ధైర్యంగా పశ్చిమ ప్రకాశం ప్రజలకు అందించి స్వాతంత్ర్యోద్యమ విశేషాలను వివరించారు. తన చివరి రోజు వరకు ఖద్దరు దుస్తులే ధరించారు.


ఓవీ రమణయ్య (ఫైల్)

గర్జించిన గదర్ వీరులు చెంచయ్య, కాకుమాని


దరిశి చెంచయ్య (ఫైల్)


కాకుమాని వెంకటేశ్వర్లు(ఫైల్)

బ్రిటీష్ పాలకుల నిరంకుశత్వంపై కనిగిరి గదర్ వీరులు గర్జించారు. గదర్ పార్టీ వ్యవస్థాపక సభ్యుడు, విప్లవకారుడైన దరిశి చెంచయ్య చిన్ననాటి నుంచే బ్రిటీష్ నిరంకుశపాలనకు వ్యతిరేకంగా తిరుగుబాటు ప్రారంభించారు. ఉన్నత విద్యను అభ్యసించేందుకు ఒంగోలు వచ్చిన చెంచయ్య.. 1905లో వందేమాతర ఉద్యమం, ఆ తర్వాత స్వదేశీ ఉద్యమాలకు ఆకర్షితుడయ్యారు. అమెరికా, కెనడా దేశాల్లోని సిక్కులను, వ్యవసాయ కార్మికులను సమీకరించి 1913లో గదర్ పార్టీని స్థాపించారు. గదర్ అనే పత్రికను కూడా నడిపారు. 36 ఏళ్ల రాజకీయ జీవితంలో ఎనిమిదేళ్లు జైల్లోనే గడిపారు. 1931–32లో ఉప్పు సత్యాగ్రాహ ఉద్యమం, దేవాలయ ప్రవేశ ఉద్యమంలో పాల్గొన్నారు. పరిపూర్ణ అనే గిరిజన బాలికను పెంచుకున్న ఆయన స్త్రీ విద్య, హరిజనోద్యమం, మూఢవిశ్వాసాలకు వ్యతిరేకంగా అనేక పోరాటాలు చేశారు.

◈ కనిగిరి నియోజకవర్గంలోని పీసీపల్లి మండలం పెద ఇర్లపాడులోని ఓ నిరుపేద ఆర్యవైశ్య కుటుంబంలో జన్మించిన కాకుమాని వెంకటేశ్వర్లు గదర్ పార్టీ వ్యవస్థాపకుడు దరిశి చెంచయ్యతో సన్నిహితంగా మెలిగేవారు. కేసులు ఎదుర్కొని ఏడాదిన్నర పాటు అజ్ఞాతంలో గడిపారు. పెద ఇర్లపాడుకు చెందిన కొందరు వ్యక్తులు ఇచ్చిన సమాచారంతో పోలీసులు బంధించి యల్లమందారెడ్డి ఆచూకీ చెప్పాలని చిత్రహింసలు పెట్టారు. సమాచారం ఇవ్వనని తెగేసి చెప్పడంతో 1950 సెప్టెంబర్ 19న యల్లమందారెడ్డి స్వగ్రామమైన నేరేడుపల్లిలో రాతి కూసానికి కట్టి తుపాకీతో కాల్చి చంపారు.


పెద ఇర్లపాడులో కాకుమాని స్తూపం

సాక్షి క్లాసిఫైడ్స్

Education

■ Join M.Com, MA English, MSW-get Scholarships Qualified PG Set, BSc Com/ Elect, B.Com Comp, BA EC / HI / SP Eng, PLNM Degree College ✆ 9177408565 [G-801087]

Wanted

■ ఒంగోలు నందు 6th to 9th క్లాస్ IIT కెమిస్ట్రీ, 1st to 7th క్లాస్ ఇంగ్లీష్ సబ్జెక్ట్, కంప్యూటర్స్‌కి టీచర్స్ మరియు లేడీ & జెంట్ వార్డెన్స్ కావలెను. సంప్ర॥✆ 8309426888 [O-190007]

■ జాయ్ హాస్పిటల్ ఒంగోలు నందు పనిచేయుటకు క్వాలిఫైడ్ నర్సులు-2, ఫార్మాసిస్టులు-2, రిసెప్షనిస్టులు-2, కావలెను. వివరాలకు సంప్ర॥ ✆ 93903 13574, 08592-283500. [O-190008]

■ ఒంగోలు RTC బస్టాండ్ దగ్గర నారాయణ ప్యాలస్ నందు పనిచేయుటకు మేనేజర్స్, సూపర్‌వైజర్స్, లేడీ రిసెప్షనిస్టు, రూమ్ బాయ్స్ కావలెను. ఆకర్షణీయమైన జీతం కలదు. ✆ 75692 35857 [O-190009]

■ ఒంగోలులోని గ్రోత్‌సెంటర్ నందు పని చేయుటకు సెక్యూరిటి సూపర్‌వైజర్స్, గార్డ్స్ కావలెను. రూం+భోజనం కలదు. సంప్ర॥ 8500405004, 8985422255 [G-783021]

■ త్రివేణి హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్ / నర్సులు కావలెను. ఫ్రీ వసతి+భోజనం. జీతం: 18K, ఫోన్ : 9160900024, 9640400073 [H-796267]

■ అర్జెంటుగా ఖాళీ స్థలాల్లో వాచ్‌మెన్ మరియు సూపర్‌వైజర్‌గా పని చేయుటకు కావలెను. మార్కాపురం ఖల్లలపాడు, ఇడుపూరు మరియు గుంటూరు ఏరియాల కొరకు కావలెను. ఇ–మెయిల్ : mktg.sec2011@gmail.com సంప్రదించండి : 9440050036, 8465030935, 7569783139 [H-796671]

వివరాలకు సంప్రదించండి : క్లాసిఫైడ్స్ : ఒంగోలు 90102 02762

గమనిక
సాక్షి తెలుగు దినపత్రికలో రోజూ ప్రచురించే క్లాసిఫైడ్ ప్రకటనలు చదివి, వాటిని నిశితంగా పరిశీలించిన పిదప ప్రతిస్పందించాల్సిందిగా మా పాఠకులను కోరడమైనది. ప్రకటనదారు తెలిపే లేదా క్లైయిమ్ చేసే వాటితో ఈ వార్తా పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

यूनियन बैंक Union Bank of India

కందుకూరు-2 బ్రాంచ్, ఎస్.పి.ఎస్.ఆర్.నెల్లూరు జిల్లా. ఇ-మెయిల్ : ubin0803049@unionbankofindia.bank

స్వాధీనత ప్రకటన

[రూల్ 8(1)] సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002) (స్థిరాస్తుల కొరకు)

ఐందుమూలముగా, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, కందుకూరు-2 బ్రాంచ్ అధీకృత అధికారి అయిన దిగువ సంతకందారు సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ మరియు ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం 2002 (54 ఆఫ్ 2002) క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002లోని రూల్ 3 తో చదవబడే సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారములను వినియోగించుకుంటూ దిగువ తెలిపిన ఋణగ్రహీతలు / హామీదారులకు డిమాండ్ నోటీసు అందుకున్న తేదీ నుండి 60 రోజులలోపు నోటీసులో తెలిపిన బకాయిలను మరియు తదుపరి వడ్డీని చెల్లించవలసి కోరడమైనది.

సదరు మొత్తాన్ని తిరిగి చెల్లించుటలో ఋణగ్రహీతలు / హామీదారులు విఫలమైనందున సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ యొక్క రూల్ 8తో చదువుకొనవలసిన సదరు చట్టం ద్వారా సెక్షన్ 13(4) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగిస్తూ దిగువ సంతకందారు దిగువ వివరించిన ఆస్తిని దిగువ తెలిపిన తేదీలలో స్వాధీనం చేసుకొన్నారని ఋణగ్రహీతలు మరియు సాధారణ ప్రజానీకానికి ఈ నోటీసు ద్వారా తెలుపడమైనది.

ఋణగ్రహీతలు సెక్యూర్డ్ ఆస్తుల విమోచనం కొరకు గడువు లభ్యతపై సదరు చట్టంలోని సెక్షన్ 13 యొక్క సబ్-సెక్షన్ (8)లోని నిబంధనలు గమనించగలరు.

ఋణగ్రహీత మరియు సాధారణ ప్రజానీకానికి ఐందుమూలముగా హెచ్చరించునది ఏమనగా, సదరు ఆస్తితో ఎవరూ ఎట్టి లావాదేవీలు జరుపరాదు. సదరు ఆస్తితో జరిపే ఎటువంటి లావాదేవీలైనా బకాయి మొత్తం వడ్డీ & ఖర్చులతో సహా యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, కందుకూరు-2 బ్రాంచ్ వారి చార్జీకి లోబడి ఉంటాయి.

1) ఋణగ్రహీత(లు)/తనఖాదారు(లు)/హామీదారు(లు)/సహ-పూచీదారు(లు) : శ్రీమతి బొమ్మిశెట్టి లత (ఋణగ్రహీత), భర్త. బొమ్మిశెట్టి యలమందయ్య, 20-4-106, నందవారి వీధి, కందుకూరు, ఎస్‌పిఎస్‌ఆర్ నెల్లూరు జిల్లా-523105.
డిమాండ్ నోటీసు తేది : 23.05.2024 — స్వాధీనత తేది : 09.08.2024
బకాయి మొత్తం : రూ.4,13,646/- (అక్షరాల నాలుగు లక్షల పదమూడు వేల ఆరు వందల నలభై ఆరు రూపాయలు మాత్రమే) నోటీసు అందిన తేది నుండి 60 రోజులలోగా చెల్లించవలెను.
స్థిరాస్తి వివరములు : నెల్లూరు జిల్లా, కందుకూరు మండలం, ఉప్పుచెరువు, పిఎంఎవై (యు), వైయస్ఆర్ జగనన్న నగర్, సర్వే నెం.297-3ఎ1, బ్లాకు నెం.సి4, 704 చ.గ.ల మొత్తం బ్లాకు ఏరియాలో 22 చ.గ.ల అవిభాజ్యపు వాటా తో మూడవ అంతస్తులోని 430 చ.అ.ల విస్తీర్ణంతో గల ఫ్లాటు నెం.టి1 శ్రీమతి బొమ్మిశెట్టి లత, భర్త. యలమందయ్య గారికి చెందిన భూమి & రెసిడెన్షియల్ ఫ్లాటు యావదాస్తి. ఫ్లాటు నెం.టి1 నకు హద్దులు : తూర్పు : రోడ్డు, దక్షిణం : ఫ్లాట్ నెం.2, పడమర : కారిడార్, ఉత్తరం : రోడ్డు.

2) ఋణగ్రహీత(లు)/తనఖాదారు(లు)/హామీదారు(లు)/సహ-పూచీదారు(లు) : శ్రీమతి బోయపాటి జ్యోతి (ఋణగ్రహీత), భర్త. సుబ్బారావు మాల్యాద్రి, 15-1-108/8, మంగర్లవారిపాలెం, శివాలయం వీధి దగ్గర, కందుకూరు, ఎస్‌పిఎస్‌ఆర్ నెల్లూరు జిల్లా-523105.
డిమాండ్ నోటీసు తేది : 10.05.2024 — స్వాధీనత తేది : 09.08.2024
బకాయి మొత్తం : రూ.3,80,816.24 పై (అక్షరాల మూడు లక్షల ఎనభై వేల ఎనిమిది వందల పదహారు రూపాయల ఇరవై నాలుగు పైసలు మాత్రమే) నోటీసు అందిన తేది నుండి 60 రోజులలోగా చెల్లించవలెను.
స్థిరాస్తి వివరములు : నెల్లూరు జిల్లా, కందుకూరు మండలం, ఉప్పుచెరువు, పిఎంఎవై (యు), వైయస్ఆర్ జగనన్న నగర్, సర్వే నెం.297-3ఎ1, బ్లాకు నెం.సి6, 704 చ.గ.ల మొత్తం బ్లాకు ఏరియాలో 22 చ.గ.ల అవిభాజ్యపు వాటా తో మొదటి అంతస్తులోని 430 చ.అ.ల విస్తీర్ణంతో గల ఫ్లాటు నెం.ఎఫ్4 శ్రీమతి బోయపాటి జ్యోతి, భర్త. సుబ్బారావు మాల్యాద్రి గారికి చెందిన భూమి & రెసిడెన్షియల్ ఫ్లాటు యావదాస్తి. ఫ్లాటు నెం.ఎఫ్4 నకు హద్దులు : తూర్పు : రోడ్డు, దక్షిణం : ఎ16 బ్లాక్, పడమర : కారిడార్, ఉత్తరం : ఫ్లాట్ నెం.3.

3) ఋణగ్రహీత(లు)/తనఖాదారు(లు)/హామీదారు(లు)/సహ-పూచీదారు(లు) : శ్రీ నల్లబోతుల ప్రసాద్ (ఋణగ్రహీత), తండ్రి. మురళి, 22-3-16, 4వ లైన్, నాంచారమ్మ కాలనీ, కందుకూరు, ఎస్‌పిఎస్‌ఆర్ నెల్లూరు జిల్లా-523105.
డిమాండ్ నోటీసు తేది : 23.05.2024 — స్వాధీనత తేది : 09.08.2024
బకాయి మొత్తం : రూ.3,43,108.18 పై (అక్షరాల మూడు లక్షల నలభై మూడు వేల నూట ఎనిమిది రూపాయల పద్దెనిమిది పైసలు మాత్రమే) నోటీసు అందిన తేది నుండి 60 రోజులలోగా చెల్లించవలెను.
స్థిరాస్తి వివరములు : నెల్లూరు జిల్లా, కందుకూరు మండలం, ఉప్పుచెరువు, పిఎంఎవై (యు), వైయస్ఆర్ జగనన్న నగర్, సర్వే నెం.297-3ఎ1, బ్లాకు నెం.సి6, 704 చ.గ.ల మొత్తం బ్లాకు ఏరియాలో 22 చ.గ.ల అవిభాజ్యపు వాటా తో రెండవ అంతస్తులోని 430 చ.అ.ల విస్తీర్ణంతో గల ఫ్లాటు నెం.ఎస్7 శ్రీ నల్లబోతుల ప్రసాద్, తండ్రి. మురళి గారికి చెందిన భూమి & రెసిడెన్షియల్ ఫ్లాటు యావదాస్తి. ఫ్లాటు నెం.ఎస్7 నకు హద్దులు : తూర్పు : కారిడార్, దక్షిణం : మెట్లు, పడమర : సి7 బ్లాక్, ఉత్తరం : ఫ్లాట్ నెం.8.

4) ఋణగ్రహీత(లు)/తనఖాదారు(లు)/హామీదారు(లు)/సహ-పూచీదారు(లు) : శ్రీమతి నిడమనూరి అన్నపూర్ణ (ఋణగ్రహీత), భర్త. మాల్యాద్రి, 16-108/3, సుల్తాన్ నెహిదీన్ నగర్, కందుకూరు, ఎస్‌పిఎస్‌ఆర్ నెల్లూరు జిల్లా-523105.
డిమాండ్ నోటీసు తేది : 23.05.2024 — స్వాధీనత తేది : 09.08.2024
బకాయి మొత్తం : రూ.3,39,686.77 పై (అక్షరాల మూడు లక్షల ముప్పై తొమ్మిది వేల ఆరు వందల ఎనభై ఆరు రూపాయల డెబ్బై ఏడు పైసలు మాత్రమే) నోటీసు అందిన తేది నుండి 60 రోజులలోగా చెల్లించవలెను.
స్థిరాస్తి వివరములు : నెల్లూరు జిల్లా, కందుకూరు మండలం, ఉప్పుచెరువు, పిఎంఎవై (యు), వైయస్ఆర్ జగనన్న నగర్, సర్వే నెం.297-3ఎ1, బ్లాకు నెం.సి6, 704 చ.గ.ల మొత్తం బ్లాకు ఏరియాలో 22 చ.గ.ల అవిభాజ్యపు వాటా తో రెండవ అంతస్తులోని 430 చ.అ.ల విస్తీర్ణంతో గల ఫ్లాటు నెం.ఎస్6 శ్రీమతి నిడమనూరి అన్నపూర్ణ, భర్త. మాల్యాద్రి గారికి చెందిన భూమి & రెసిడెన్షియల్ ఫ్లాటు యావదాస్తి. ఫ్లాటు నెం.ఎస్6 నకు హద్దులు : తూర్పు : కారిడార్, దక్షిణం : ఫ్లాట్ నెం.5, పడమర : సి7 బ్లాక్, ఉత్తరం : మెట్లు.

5) ఋణగ్రహీత(లు)/తనఖాదారు(లు)/హామీదారు(లు)/సహ-పూచీదారు(లు) : శ్రీ పఠాన్ చిన నయాబ్ రసూల్ (ఋణగ్రహీత), తండ్రి. సంధాని, 11-2-29/128, సంతోష్ నగర్, కుమ్మరి వీధి, కందుకూరు, ఎస్‌పిఎస్‌ఆర్ నెల్లూరు జిల్లా-523105.
డిమాండ్ నోటీసు తేది : 23.05.2024 — స్వాధీనత తేది : 09.08.2024
బకాయి మొత్తం : రూ.2,84,018.19 పై (అక్షరాల రెండు లక్షల ఎనభై నాలుగు వేల పద్దెనిమిది రూపాయల పంతొమ్మిది పైసలు మాత్రమే) నోటీసు అందిన తేది నుండి 60 రోజులలోగా చెల్లించవలెను.
స్థిరాస్తి వివరములు : నెల్లూరు జిల్లా, కందుకూరు మండలం, ఉప్పుచెరువు, పిఎంఎవై (యు), వైయస్ఆర్ జగనన్న నగర్, సర్వే నెం.297-3ఎ1, బ్లాకు నెం.సి6, 704 చ.గ.ల మొత్తం బ్లాకు ఏరియాలో 22 చ.గ.ల అవిభాజ్యపు వాటా తో రెండవ అంతస్తులోని 430 చ.అ.ల విస్తీర్ణంతో గల ఫ్లాటు నెం.ఎస్4 శ్రీ పఠాన్ చిన నయాబ్ రసూల్, తండ్రి. సంధాని గారికి చెందిన భూమి & రెసిడెన్షియల్ ఫ్లాటు యావదాస్తి. ఫ్లాటు నెం.ఎస్4 నకు హద్దులు : తూర్పు : రోడ్డు, దక్షిణం : ఎ16 బ్లాక్, పడమర : కారిడార్, ఉత్తరం : ఫ్లాట్ నెం.3.

6) ఋణగ్రహీత(లు)/తనఖాదారు(లు)/హామీదారు(లు)/సహ-పూచీదారు(లు) : శ్రీమతి షేక్ హీరాబీ (ఋణగ్రహీత), భర్త. షేక్ ఖాదర్ భాషా, 16/4/12, వెంకటేశ్వర నగర్, కందుకూరు, ఎస్‌పిఎస్‌ఆర్ నెల్లూరు జిల్లా-523105.
డిమాండ్ నోటీసు తేది : 10.05.2024 — స్వాధీనత తేది : 09.08.2024
బకాయి మొత్తం : రూ.4,16,363.71 పై (అక్షరాల నాలుగు లక్షల పదహారు వేల మూడు వందల అరవై మూడు రూపాయల డెబ్బై ఒక్క పైసలు మాత్రమే) నోటీసు అందిన తేది నుండి 60 రోజులలోగా చెల్లించవలెను.
స్థిరాస్తి వివరములు : నెల్లూరు జిల్లా, కందుకూరు మండలం, ఉప్పుచెరువు, పిఎంఎవై (యు), వైయస్ఆర్ జగనన్న నగర్, సర్వే నెం.297-3ఎ1, బ్లాకు నెం.సి6, 704 చ.గ.ల మొత్తం బ్లాకు ఏరియాలో 22 చ.గ.ల అవిభాజ్యపు వాటా తో మొదటి అంతస్తులోని 430 చ.అ.ల విస్తీర్ణంతో గల ఫ్లాటు నెం.ఎఫ్1 శ్రీమతి షేక్ హీరాబీ, భర్త. షేక్ ఖాదర్ భాషా గారికి చెందిన భూమి & రెసిడెన్షియల్ ఫ్లాటు యావదాస్తి. ఫ్లాటు నెం.ఎఫ్1 నకు హద్దులు : తూర్పు : రోడ్డు, దక్షిణం : ఫ్లాట్ నెం.2, పడమర : కారిడార్, ఉత్తరం : రోడ్డు.

7) ఋణగ్రహీత(లు)/తనఖాదారు(లు)/హామీదారు(లు)/సహ-పూచీదారు(లు) : శ్రీమతి షేక్ నసీరున్ (ఋణగ్రహీత), భర్త. ఖాలేషా, డి.నెం.24-8-26/1, [illegible] కాలనీ, కందుకూరు, ఎస్‌పిఎస్‌ఆర్ నెల్లూరు జిల్లా-523105.
డిమాండ్ నోటీసు తేది : 23.05.2024 — స్వాధీనత తేది : 09.08.2024
బకాయి మొత్తం : రూ.2,97,675.98 పై (అక్షరాల రెండు లక్షల తొంభై ఏడు వేల ఆరు వందల డెబ్బై ఐదు రూపాయల తొంభై ఎనిమిది పైసలు మాత్రమే) నోటీసు అందిన తేది నుండి 60 రోజులలోగా చెల్లించవలెను.
స్థిరాస్తి వివరములు : నెల్లూరు జిల్లా, కందుకూరు మండలం, ఉప్పుచెరువు, పిఎంఎవై (యు), వైయస్ఆర్ జగనన్న నగర్, సర్వే నెం.297-3ఎ1, బ్లాకు నెం.సి6, 704 చ.గ.ల మొత్తం బ్లాకు ఏరియాలో 22 చ.గ.ల అవిభాజ్యపు వాటా తో గ్రౌండ్ ఫ్లోర్‌లోని 430 చ.అ.ల విస్తీర్ణంతో గల ఫ్లాటు నెం.జి7 శ్రీమతి షేక్ నసీరున్, భర్త. ఖాలేషా గారికి చెందిన భూమి & రెసిడెన్షియల్ ఫ్లాటు యావదాస్తి. ఫ్లాటు నెం.జి7 నకు హద్దులు : తూర్పు : కారిడార్, దక్షిణం : మెట్లు, పడమర : సి7 బ్లాక్, ఉత్తరం : ఫ్లాట్ నెం.8.

8) ఋణగ్రహీత(లు)/తనఖాదారు(లు)/హామీదారు(లు)/సహ-పూచీదారు(లు) : శ్రీ షేక్ సుల్తాన్ భాషా (ఋణగ్రహీత), తండ్రి. ఖాదర్ భాషా, డి.నెం.15-2-106, గుర్రంవారిపాలెం, కందుకూరు, ఎస్‌పిఎస్‌ఆర్ నెల్లూరు జిల్లా-523105.
డిమాండ్ నోటీసు తేది : 23.05.2024 — స్వాధీనత తేది : 09.08.2024
బకాయి మొత్తం : రూ.3,46,822.53 పై (అక్షరాల మూడు లక్షల నలభై ఆరు వేల ఎనిమిది వందల ఇరవై రెండు రూపాయల యాభై మూడు పైసలు మాత్రమే) నోటీసు అందిన తేది నుండి 60 రోజులలోగా చెల్లించవలెను.
స్థిరాస్తి వివరములు : నెల్లూరు జిల్లా, కందుకూరు మండలం, ఉప్పుచెరువు, పిఎంఎవై (యు), వైయస్ఆర్ జగనన్న నగర్, సర్వే నెం.297-3ఎ1, బ్లాకు నెం.సి6, 704 చ.గ.ల మొత్తం బ్లాకు ఏరియాలో 22 చ.గ.ల అవిభాజ్యపు వాటా తో మూడవ అంతస్తులోని 430 చ.అ.ల విస్తీర్ణంతో గల ఫ్లాటు నెం.టి6 శ్రీ షేక్ సుల్తాన్ భాషా, తండ్రి. ఖాదర్ భాషా గారికి చెందిన భూమి & రెసిడెన్షియల్ ఫ్లాటు యావదాస్తి. ఫ్లాటు నెం.టి6 నకు హద్దులు : తూర్పు : కారిడార్, దక్షిణం : ఫ్లాట్ నెం.5, పడమర : సి7 బ్లాక్, ఉత్తరం : మెట్లు.

9) ఋణగ్రహీత(లు)/తనఖాదారు(లు)/హామీదారు(లు)/సహ-పూచీదారు(లు) : శ్రీమతి సయ్యద్ నవీర (ఋణగ్రహీత), భర్త. షాహిద్, డి.నెం.18-4-24/5, అవెనిస్ బిషప్, అబిలాషండియనారిపాలెం, కందుకూరు, ఎస్‌పిఎస్‌ఆర్ నెల్లూరు జిల్లా-523105.
డిమాండ్ నోటీసు తేది : 10.05.2024 — స్వాధీనత తేది : 09.08.2024
బకాయి మొత్తం : రూ.3,52,643.79 పై (అక్షరాల మూడు లక్షల యాభై రెండు వేల ఆరు వందల నలభై మూడు రూపాయల డెబ్బై తొమ్మిది పైసలు మాత్రమే) నోటీసు అందిన తేది నుండి 60 రోజులలోగా చెల్లించవలెను.
స్థిరాస్తి వివరములు : నెల్లూరు జిల్లా, కందుకూరు మండలం, ఉప్పుచెరువు, పిఎంఎవై (యు), వైయస్ఆర్ జగనన్న నగర్, సర్వే నెం.297-3ఎ1, బ్లాకు నెం.సి6, 704 చ.గ.ల మొత్తం బ్లాకు ఏరియాలో 22 చ.గ.ల అవిభాజ్యపు వాటా తో మూడవ అంతస్తులోని 430 చ.అ.ల విస్తీర్ణంతో గల ఫ్లాటు నెం.టి8 శ్రీమతి సయ్యద్ నవీర, భర్త. షాహిద్ గారికి చెందిన భూమి & రెసిడెన్షియల్ ఫ్లాటు యావదాస్తి. ఫ్లాటు నెం.టి8 నకు హద్దులు : తూర్పు : కారిడార్, దక్షిణం : ఫ్లాట్ నెం.7, పడమర : సి7 బ్లాక్, ఉత్తరం : రోడ్డు.

10) ఋణగ్రహీత(లు)/తనఖాదారు(లు)/హామీదారు(లు)/సహ-పూచీదారు(లు) : శ్రీమతి వేటూరి కామేశ్వరి (ఋణగ్రహీత), భర్త. కృష్ణమూర్తి, డి.నెం.21-1-24/2, నందవారి వీధి, కందుకూరు, ఎస్‌పిఎస్‌ఆర్ నెల్లూరు జిల్లా-523105.
డిమాండ్ నోటీసు తేది : 23.05.2024 — స్వాధీనత తేది : 09.08.2024
బకాయి మొత్తం : రూ.3,45,417.51 పై (అక్షరాల మూడు లక్షల నలభై ఐదు వేల నాలుగు వందల పదిహేడు రూపాయల యాభై ఒక్క పైసలు మాత్రమే) నోటీసు అందిన తేది నుండి 60 రోజులలోగా చెల్లించవలెను.
స్థిరాస్తి వివరములు : నెల్లూరు జిల్లా, కందుకూరు మండలం, ఉప్పుచెరువు, పిఎంఎవై (యు), వైయస్ఆర్ జగనన్న నగర్, సర్వే నెం.297-3ఎ1, బ్లాకు నెం.సి8, 704 చ.గ.ల మొత్తం బ్లాకు ఏరియాలో 22 చ.గ.ల అవిభాజ్యపు వాటా తో మొదటి అంతస్తులోని 430 చ.అ.ల విస్తీర్ణంతో గల ఫ్లాటు నెం.ఎఫ్8 శ్రీమతి వేటూరి కామేశ్వరి, భర్త. కృష్ణమూర్తి గారికి చెందిన భూమి & రెసిడెన్షియల్ ఫ్లాటు యావదాస్తి. ఫ్లాటు నెం.ఎఫ్8 నకు హద్దులు : తూర్పు : కారిడార్, దక్షిణం : ఫ్లాట్ నెం.7, పడమర : కారిడార్, ఉత్తరం : ఫ్లాట్ నెం.1.

11) ఋణగ్రహీత(లు)/తనఖాదారు(లు)/హామీదారు(లు)/సహ-పూచీదారు(లు) : శ్రీమతి వెంకనూరి లక్ష్మమ్మ (ఋణగ్రహీత), భర్త. కొండయ్య, 5-1-123, ఆనందపురం, కందుకూరు, ఎస్‌పిఎస్‌ఆర్ నెల్లూరు జిల్లా-523105.
డిమాండ్ నోటీసు తేది : 23.05.2024 — స్వాధీనత తేది : 12.08.2024
బకాయి మొత్తం : రూ.2,87,734.21 పై (అక్షరాల రెండు లక్షల ఎనభై ఏడు వేల ఏడు వందల ముప్పై నాలుగు రూపాయల ఇరవై ఒక్క పైసలు మాత్రమే) నోటీసు అందిన తేది నుండి 60 రోజులలోగా చెల్లించవలెను.
స్థిరాస్తి వివరములు : నెల్లూరు జిల్లా, కందుకూరు మండలం, ఉప్పుచెరువు, పిఎంఎవై (యు), వైయస్ఆర్ జగనన్న నగర్, సర్వే నెం.297-3ఎ1, బ్లాకు నెం.బి1, 608 చ.గ.ల మొత్తం బ్లాకు ఏరియాలో 19 చ.గ.ల అవిభాజ్యపు వాటా తో గ్రౌండ్ ఫ్లోర్‌లోని 365 చ.అ.ల విస్తీర్ణంతో గల ఫ్లాటు నెం.జి7 శ్రీమతి వెంకనూరి లక్ష్మమ్మ, భర్త. కొండయ్య గారికి చెందిన భూమి & రెసిడెన్షియల్ ఫ్లాటు యావదాస్తి. ఫ్లాటు నెం.జి7 నకు హద్దులు : తూర్పు : కారిడార్, దక్షిణం : మెట్లు, పడమర : రోడ్డు, ఉత్తరం : ఫ్లాట్ నెం.8.

12) ఋణగ్రహీత(లు)/తనఖాదారు(లు)/హామీదారు(లు)/సహ-పూచీదారు(లు) : శ్రీమతి జల్లెలమూడి కల్పన (ఋణగ్రహీత), భర్త. వెంకటేశ్వర్లు, 23-4-13, వెంకటాద్రిపాలెం, కందుకూరు, ఎస్‌పిఎస్‌ఆర్ నెల్లూరు జిల్లా-523105.
డిమాండ్ నోటీసు తేది : 23.05.2024 — స్వాధీనత తేది : 12.08.2024
బకాయి మొత్తం : రూ.3,05,960.04 పై (అక్షరాల మూడు లక్షల ఐదు వేల తొమ్మిది వందల అరవై రూపాయల నాలుగు పైసలు మాత్రమే) నోటీసు అందిన తేది నుండి 60 రోజులలోగా చెల్లించవలెను.
స్థిరాస్తి వివరములు : నెల్లూరు జిల్లా, కందుకూరు మండలం, ఉప్పుచెరువు, పిఎంఎవై (యు), వైయస్ఆర్ జగనన్న నగర్, సర్వే నెం.297-3ఎ1, బ్లాకు నెం.బి1, 608 చ.గ.ల మొత్తం బ్లాకు ఏరియాలో 19 చ.గ.ల అవిభాజ్యపు వాటా తో మూడవ అంతస్తులోని 365 చ.అ.ల విస్తీర్ణంతో గల ఫ్లాటు నెం.టి4 శ్రీమతి జల్లెలమూడి కల్పన, భర్త. వెంకటేశ్వర్లు గారికి చెందిన భూమి & రెసిడెన్షియల్ ఫ్లాటు యావదాస్తి. ఫ్లాటు నెం.టి4 నకు హద్దులు : తూర్పు : బి2 బ్లాక్, దక్షిణం : బి8 బ్లాక్, పడమర : కారిడార్, ఉత్తరం : ఫ్లాట్ నెం.3.

13) ఋణగ్రహీత(లు)/తనఖాదారు(లు)/హామీదారు(లు)/సహ-పూచీదారు(లు) : శ్రీమతి మునగల రమణమ్మ (ఋణగ్రహీత), భర్త. వెంకట సుబ్బయ్య, 1-, [illegible] నగర్, కందుకూరు, ఎస్‌పిఎస్‌ఆర్ నెల్లూరు జిల్లా-523105.
డిమాండ్ నోటీసు తేది : 10.05.2024 — స్వాధీనత తేది : 12.08.2024
బకాయి మొత్తం : రూ.3,05,607.29 పై (అక్షరాల మూడు లక్షల ఐదు వేల ఆరు వందల ఏడు రూపాయల ఇరవై తొమ్మిది పైసలు మాత్రమే) నోటీసు అందిన తేది నుండి 60 రోజులలోగా చెల్లించవలెను.
స్థిరాస్తి వివరములు : నెల్లూరు జిల్లా, కందుకూరు మండలం, ఉప్పుచెరువు, పిఎంఎవై (యు), వైయస్ఆర్ జగనన్న నగర్, సర్వే నెం.297-3ఎ1, బ్లాకు నెం.బి1, 608 చ.గ.ల మొత్తం బ్లాకు ఏరియాలో 19 చ.గ.ల అవిభాజ్యపు వాటా తో రెండవ అంతస్తులోని 365 చ.అ.ల విస్తీర్ణంతో గల ఫ్లాటు నెం.ఎస్8 శ్రీమతి మునగల రమణమ్మ, భర్త. వెంకట సుబ్బయ్య గారికి చెందిన భూమి & రెసిడెన్షియల్ ఫ్లాటు యావదాస్తి. ఫ్లాటు నెం.ఎస్8 నకు హద్దులు : తూర్పు : కారిడార్, దక్షిణం : ఫ్లాట్ నెం.7, పడమర : రోడ్డు, ఉత్తరం : రోడ్డు.

14) ఋణగ్రహీత(లు)/తనఖాదారు(లు)/హామీదారు(లు)/సహ-పూచీదారు(లు) : శ్రీమతి పెరుగు వరలక్ష్మి (ఋణగ్రహీత), భర్త. వెంకటేశ్వర్లు, 18-2-63/3, [illegible]పాలెం, కందుకూరు, ఎస్‌పిఎస్‌ఆర్ నెల్లూరు జిల్లా-523105.
డిమాండ్ నోటీసు తేది : 10.05.2024 — స్వాధీనత తేది : 12.08.2024
బకాయి మొత్తం : రూ.4,19,137/- (అక్షరాల నాలుగు లక్షల పంతొమ్మిది వేల నూట ముప్పై ఏడు రూపాయలు మాత్రమే) నోటీసు అందిన తేది నుండి 60 రోజులలోగా చెల్లించవలెను.
స్థిరాస్తి వివరములు : నెల్లూరు జిల్లా, కందుకూరు మండలం, ఉప్పుచెరువు, పిఎంఎవై (యు), వైయస్ఆర్ జగనన్న నగర్, సర్వే నెం.297-3ఎ1, బ్లాకు నెం.సి2, 704 చ.గ.ల మొత్తం బ్లాకు ఏరియాలో 22 చ.గ.ల అవిభాజ్యపు వాటా తో రెండవ అంతస్తులోని 430 చ.అ.ల విస్తీర్ణంతో గల ఫ్లాటు నెం.ఎస్2 శ్రీమతి పెరుగు వరలక్ష్మి, భర్త. వెంకటేశ్వర్లు గారికి చెందిన భూమి & రెసిడెన్షియల్ ఫ్లాటు యావదాస్తి. ఫ్లాటు నెం.ఎస్2 నకు హద్దులు : తూర్పు : సి3 బ్లాక్, దక్షిణం : ఓపెన్ స్పేస్, పడమర : కారిడార్, ఉత్తరం : ఫ్లాట్ నెం.1.

15) ఋణగ్రహీత(లు)/తనఖాదారు(లు)/హామీదారు(లు)/సహ-పూచీదారు(లు) : శ్రీమతి పువ్వాడి రజని (ఋణగ్రహీత), భర్త. మోహన్ రావు, 16-6-10, గుర్రంవారిపాలెం, కందుకూరు, ఎస్‌పిఎస్‌ఆర్ నెల్లూరు జిల్లా-523105.
డిమాండ్ నోటీసు తేది : 10.05.2024 — స్వాధీనత తేది : 12.08.2024
బకాయి మొత్తం : రూ.3,06,290.29 పై (అక్షరాల మూడు లక్షల ఆరు వేల రెండు వందల తొంభై రూపాయల ఇరవై తొమ్మిది పైసలు మాత్రమే) నోటీసు అందిన తేది నుండి 60 రోజులలోగా చెల్లించవలెను.
స్థిరాస్తి వివరములు : నెల్లూరు జిల్లా, కందుకూరు మండలం, ఉప్పుచెరువు, పిఎంఎవై (యు), వైయస్ఆర్ జగనన్న నగర్, సర్వే నెం.297-3ఎ1, బ్లాకు నెం.బి1, 608 చ.గ.ల మొత్తం బ్లాకు ఏరియాలో 19 చ.గ.ల అవిభాజ్యపు వాటా తో రెండవ అంతస్తులోని 365 చ.అ.ల విస్తీర్ణంతో గల ఫ్లాటు నెం.ఎస్1 శ్రీమతి పువ్వాడి రజని, భర్త. మోహన్ రావు గారికి చెందిన భూమి & రెసిడెన్షియల్ ఫ్లాటు యావదాస్తి. ఫ్లాటు నెం.ఎస్1 నకు హద్దులు : తూర్పు : బి2 బ్లాక్, దక్షిణం : ఫ్లాట్ నెం.2, పడమర : కారిడార్, ఉత్తరం : రోడ్డు.

16) ఋణగ్రహీత(లు)/తనఖాదారు(లు)/హామీదారు(లు)/సహ-పూచీదారు(లు) : శ్రీమతి కావి రమాదేవి (ఋణగ్రహీత), భర్త. శ్రీనివాసులు, 14-2-33, ఖాజీపాలెం, కందుకూరు, ఎస్‌పిఎస్‌ఆర్ నెల్లూరు జిల్లా-523105.
డిమాండ్ నోటీసు తేది : 23.05.2024 — స్వాధీనత తేది : 12.08.2024
బకాయి మొత్తం : రూ.3,09,915.20 పై (అక్షరాల మూడు లక్షల తొమ్మిది వేల తొమ్మిది వందల పదిహేను రూపాయల ఇరవై పైసలు మాత్రమే) నోటీసు అందిన తేది నుండి 60 రోజులలోగా చెల్లించవలెను.
స్థిరాస్తి వివరములు : నెల్లూరు జిల్లా, కందుకూరు మండలం, ఉప్పుచెరువు, పిఎంఎవై (యు), వైయస్ఆర్ జగనన్న నగర్, సర్వే నెం.297-3ఎ1, బ్లాకు నెం.బి1, 608 చ.గ.ల మొత్తం బ్లాకు ఏరియాలో 19 చ.గ.ల అవిభాజ్యపు వాటా తో రెండవ అంతస్తులోని 365 చ.అ.ల విస్తీర్ణంతో గల ఫ్లాటు నెం.ఎస్7 శ్రీమతి కావి రమాదేవి, భర్త. శ్రీనివాసులు గారికి చెందిన భూమి & రెసిడెన్షియల్ ఫ్లాటు యావదాస్తి. ఫ్లాటు నెం.ఎస్7 నకు హద్దులు : తూర్పు : కారిడార్, దక్షిణం : మెట్లు, పడమర : రోడ్డు, ఉత్తరం : ఫ్లాట్ నెం.8.

హైవే విస్తరణకు సహకరించాలి

బేస్తవారిపేట: హైవే విస్తరణకు సహకరించాలని మార్కాపురం సబ్ కలెక్టర్ రాహుల్ మీనా కోరారు. బుధవారం స్థానిక ఎంపీడీఓ కార్యాలయ సమావేశ హాలులో 544డీ జాతీయ రహదారి విస్తరణపై గృహ యజమానులు, స్థల యజమానులతో ఆయన సమావేశమయ్యారు. ఇప్పటికే గజిట్ నోటిఫికేషన్ విడుదల చేయడం, నష్టపరిహారం యజమానుల బ్యాంక్ ఖాతాల్లో జమ చేసినట్లు చెప్పారు. బేస్తవారిపేట పాత సినిమాహాల్ సెంటర్ నుంచి జంక్షన్ వరకు సర్వీస్ రోడ్డు విస్తరణ పనులు అసంపూర్తిగా ఉండటంతో ట్రాఫిక్ సమస్య తీవ్రంగా ఉందన్నారు. రాకపోకలకు వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. యజమానులు, దుకాణదారుల సమస్యలు ఏమైనా ఉంటే తెలపాలని కోరారు. హైవే విస్తరణ పనులు పూర్తి స్థాయిలో చేయక పోవడంతో



గృహ యజమానులతో మాట్లాడుతున్న సబ్ కలెక్టర్ రాహుల్ మీనా

రోడ్డు ప్రమాదాల్లో అనేక మంది ప్రాణాలు కోల్పోతున్నారని, సర్వీస్ రోడ్ల చివర డ్రైనేజీ కాలువ ఏర్పాటు చేయాలని, హైవేకు ఇరువైపులా ఏర్పాటు చేసిన ఇనుప గ్రిల్‌ను తొలగించి రోడ్డు మధ్యలో కంభంలో ఏర్పాటు చేసినట్లు డివైడర్ ఏర్పాటు చేయాలని, 100 అడుగుల నుంచి 80-90 అడుగులకు రోడ్డు నిర్మాణం తగ్గించడంతో దుకాణాలు పూర్తిగా పోకుండా ఉంటాయని, నష్టపరిహారం పెంచాలని, చిన్నచిన్న గ్రామాల్లో కూడా ఎన్‌హెచ్ వాళ్లు బస్‌షెల్టర్ ఏర్పాటు చేశారుకానీ మేజర్ పంచాయతీలో చేయలేదని యజమానులు సబ్ కలెక్టర్ దృష్టికి తెచ్చారు. ఎన్‌హెచ్ రూల్స్ ప్రకారం 30 మీటర్లు రోడ్డు నిర్మాణం చేయాల్సి ఉందని, కంభంలో నాలుగు లేన్ల రోడ్డు అయినందున రోడ్డు మధ్యలో డివైడర్ వచ్చిందని, ఎన్‌హెచ్ ఇంజినీర్స్, రెవెన్యూ అధికారులు రోడ్డు విస్తరణకు మార్కింగ్ ఇస్తారని సబ్ కలెక్టర్ తెలిపారు. బస్టాండ్‌లో సర్వీస్ రోడ్డు, ఎన్‌హెచ్ కాంట్రాక్టర్ ఇష్టారాజ్యంగా నిర్మించిన భారీ ఇనుప విద్యుత్ స్తంభాలను పరిశీలించారు. ఇన్‌చార్జి తహసీల్దార్ షేక్ పర్వీన్, ఎన్‌హెచ్ ఇంజినీర్లు పాల్గొన్నారు.

స్వాతంత్ర్య స్ఫూర్తితో ముందుకు సాగుదాం



జెండా ర్యాలీలో పాల్గొన్న సబ్‌కలెక్టర్ రాహుల్‌మీనా, సీఐ వెంకటేశ్వర్లు కమిషనర్, తహశీల్దార్ తదితరులు



తర్లుపాడులో మానవహారం నిర్వహిస్తున్న విద్యార్థులు

మార్కాపురం: స్వాతంత్ర్య ఉద్యమ స్ఫూర్తితో అందరం ముందుకు సాగుదామని సబ్‌కలెక్టర్ రాహుల్‌మీనా అన్నారు. ఇండిపెండెన్స్ డేను పురస్కరించుకుని బుధవారం అధికారులతో కలిసి జెండా ర్యాలీలో పాల్గొన్నారు. ప్రజల్లో దేశభక్తి ఉండాలని సూచించారు. ర్యాలీలో సీఐ అవుల వెంకటేశ్వర్లు, మున్సిపల్ కమిషనర్ కిరణ్‌కుమార్, డీఈ సుభానీ, తహశీల్దార్ చిరంజీవి, పట్టణ ఎస్సై అబ్దుల్ రెహమాన్, మెప్మా మేనేజర్ ఎలీషా, వివిధ శాఖల సిబ్బంది పాల్గొన్నారు.

విద్యార్థినులకు బహుమతుల పంపిణీ

అర్ధవీడు (బేస్తవారిపేట): స్వాతంత్ర్య దిన వేడుకల సందర్భంగా స్థానిక కస్తూరిబా గురుకుల పాఠశాలలో ఆంధ్ర ప్రగతి గ్రామీణ బ్యాంక్ ఆధ్వర్యంలో విద్యార్థినులకు బుధవారం వ్యాసరచన, వక్తృత్వ పోటీలు నిర్వహించారు. పోటీల్లో గెలుపొందిన ఏనిమిది మంది విద్యార్థులకు బహుమతులు పంపిణీ చేశారు. ఏపీజీబీలో బీటెక్, ఎంటెక్ చదువుతున్న విద్యార్థులకు ఎడ్యుకేషన్ రుణాలు ఇస్తున్నట్లు బ్యాంక్ మేనేజర్ బద్రీనాథ్ తెలిపారు. కేజీబీవీ ప్రిన్సిపాల్ మాలతి, బ్యాంక్ అసిస్టెంట్ మేనేజర్ మణికంఠ, బ్యాంక్ సిబ్బంది, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

స్వాతంత్ర్య దిన వేడుకలకు హాజరుకావాలి

బేస్తవారిపేట: స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో స్వాతంత్ర్య దిన వేడుకలు గురువారం ఉదయం 9 గంటలకు నిర్వహించనున్నట్లు ఎంపీడీఓ టి.పార్వతి తెలిపారు. ఎంపీపీ వేగినాటి ఓసూరారెడ్డి అధ్యక్షతన జెండా ఆవిష్కరణ జరుగుతుందన్నారు. జెడ్పీటీసీ, మండల ఉపాధ్యక్షులు, ఎంపీటీసీ సభ్యులు, ఎన్ఆర్ఈజీఎస్‌సిబ్బందివేడుకల్లోపాల్గొనాలని ఆమె కోరారు.

గిద్దలూరు ప్రభుత్వ వైద్యశాలకు అవార్డు

గిద్దలూరు రూరల్: ఆయుష్మాన్ భారత్ డిజిటల్ మిషన్ సేవలకు గిద్దలూరు ప్రభుత్వ వైద్యశాలకు స్వాతంత్ర్య దిన అవార్డు దక్కిందని వైద్యశాల సూపరింటెండెంట్ డాక్టర్ సూరిబాబు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. పౌరుల ఆరోగ్య స్థితి గతులను ఎలక్ట్రానిక్ రూపంలో భద్రపరచడంలో గిద్దలూరు వైద్యశాల సమర్థంగా పనిచేసినందుకు స్వాతంత్ర్య దిన అవార్డు దక్కిందని ఆయన తెలిపారు.

ఉర్దూ స్కూల్‌లో హర్‌ఘర్ తిరంగా

తర్లుపాడు: స్థానిక ఉర్దూ పాఠశాలలో విద్యార్థులు మండల కేంద్రం తర్లుపాడులో హర్‌ఘర్ తిరంగా ర్యాలీ నిర్వహించారు. వీధుల్లో జాతీయ జెండాతో ర్యాలీ నిర్వహించారు. బస్‌స్టాండు సెంటరులో జాతీయ జెండాతో మానవహారం నిర్వహించారు. కార్యక్రమంలో హెచ్‌ఎం హర్షత్ వలి, ఉపాధ్యాయులు ఎం శ్రీనివాసులు, ఎస్ అహ్మద్ పాల్గొన్నారు.

విద్యార్థులు దేశభక్తిని అలవర్చుకోవాలి

కంభం: విద్యార్థి దశ నుంచే ప్రతి ఒక్కరూ దేశభక్తిని అలవర్చుకోవాలని ఆర్ఐఓ సైమన్ విక్టర్ అన్నారు. హర్ ఘర్ తిరంగా కార్యక్రమంలో భాగంగా బుధవారం అధికారులు, విద్యార్థులు, ఉపాధ్యాయులు జాతీయ జెండాలు చేతపట్టి పట్టణంలో ర్యాలీ నిర్వహించారు. ర్యాలీలో విద్యార్థులు జాతీయ జెండాను చేతపట్టి నినాదాలు చేస్తూ జెండా గొప్పతనాన్ని వివరించారు. ఎంపీపీ చేగిరెడ్డి తులశమ్మ, ఎంపీడీఓ మస్తాన్ వలి, ఈఓపీఆర్డీ విజయలక్ష్మి, సర్పంచ్‌లు పల్నాటి బోడయ్య, మహబూబ్‌పీరా, రసూల్, శ్రీనివాస్, మహ్మద్ బాష, కార్యదర్శులు పాల్గొన్నారు.



ర్యాలీలో జెండా ప్రదర్శిస్తున్న విజయలక్ష్మి

సంఘ విచ్ఛిన్నకర శక్తులను నిర్మూలించాలి

పొదిలి: ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం, దేశంలో శాంతి కోసం దుష్ట శక్తులను, సంఘ విచ్ఛిన్నకర శక్తులను నిర్మూలించాలని బిట్స్ విద్యా సంస్థల అధినేత, బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి బెల్లంకొండ విజయలక్ష్మి అన్నారు. హర్ ఘర్ తిరంగా ఉత్సవాలలో భాగంగా బుధవారం సాయంత్రం బిట్స్ ప్రధాన క్యాంపస్‌లో జాతీయ జండాలతో మోటారు సైకిల్ ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో విద్యా సంస్థల డైరెక్టర్ మద్దుల శ్రీనివాసులు, ఫార్మసీ ప్రిన్సిపల్ నారపుశెట్టి నాయుడు, బిఈడీ కళాశాల ప్రిన్సిపల్ తోట శ్రీనివాసులు, ప్రొఫెసర్ ఝాన్సీ ప్రియ నాయుడు, మహారాజ్ తదితరులు పాల్గొన్నారు.



విజేతలతో బ్యాంక్ మేనేజర్, టీచర్లు

ముగిసిన శిక్షణ తరగతులు

కంభం: గ్రామ పంచాయతీలు అభివృద్ధి చెందాలంటే సర్పంచ్‌లు, అధికారులు సమన్వయంతో ముందుకు సాగాలని ఎంపీపీ చేగిరెడ్డి తులశమ్మ అన్నారు. మూడో రోజు సర్పంచులు, కార్యదర్శుల శిక్షణ కార్యక్రమం బుధవారం స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ గ్రామాల్లో ప్రజల సమస్యలు గుర్తించి వాటి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలన్నారు. పారిశుధ్యంపై ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. అనంతరం పంచాయతీల్లో విద్యుత్ దీపాల నిర్వహణ, విద్యుత్ బిల్లుల చెల్లింపులు, తదితర అంశాలపై శిక్షణ ఇచ్చారు. ఎంపీడీఓ సయ్యద్ మస్తాన్‌వలి, ఈఓపీఆర్డీ విజయలక్ష్మి, కార్యదర్శులు బ్రహ్మయ్య, జ్యోష్ణులు, సుధాకర్ పాల్గొన్నారు.

17) ఋణగ్రహీత(లు)/తనఖాదారు(లు)/హామీదారు(లు)/సహ-పూచీదారు(లు) : శ్రీమతి షేక్ ఆబిదా (ఋణగ్రహీత), భర్త. అమీర్, 11-3-2, ముస్లింపాలెం, కందుకూరు, ఎస్‌పిఎస్‌ఆర్ నెల్లూరు జిల్లా-523105.
డిమాండ్ నోటీసు తేది : 10.05.2024 — స్వాధీనత తేది : 12.08.2024
బకాయి మొత్తం : రూ.4,14,984/- (అక్షరాల నాలుగు లక్షల పద్నాలుగు వేల తొమ్మిది వందల ఎనభై నాలుగు రూపాయలు మాత్రమే) నోటీసు అందిన తేది నుండి 60 రోజులలోగా చెల్లించవలెను.
స్థిరాస్తి వివరములు : నెల్లూరు జిల్లా, కందుకూరు మండలం, ఉప్పుచెరువు, పిఎంఎవై (యు), వైయస్ఆర్ జగనన్న నగర్, సర్వే నెం.297-3ఎ1, బ్లాకు నెం.సి4, 704 చ.గ.ల మొత్తం బ్లాకు ఏరియాలో 22 చ.గ.ల అవిభాజ్యపు వాటా తో మూడవ అంతస్తులోని 430 చ.అ.ల విస్తీర్ణంతో గల ఫ్లాటు నెం.టి8 శ్రీమతి షేక్ ఆబిదా, భర్త. అమీర్ గారికి చెందిన భూమి & రెసిడెన్షియల్ ఫ్లాటు యావదాస్తి. ఫ్లాటు నెం.టి8 నకు హద్దులు : తూర్పు : కారిడార్, దక్షిణం : ఫ్లాట్ నెం.7, పడమర : సి3 బ్లాక్, ఉత్తరం : రోడ్డు.

18) ఋణగ్రహీత(లు)/తనఖాదారు(లు)/హామీదారు(లు)/సహ-పూచీదారు(లు) : శ్రీమతి షేక్ చిన్న మస్తాన్ బీ (ఋణగ్రహీత), భర్త. మౌలాలి, 16-2-28, [illegible], కందుకూరు, ఎస్‌పిఎస్‌ఆర్ నెల్లూరు జిల్లా-523105.
డిమాండ్ నోటీసు తేది : 10.05.2024 — స్వాధీనత తేది : 12.08.2024
బకాయి మొత్తం : రూ.4,17,551.35 పై (అక్షరాల నాలుగు లక్షల పదిహేడు వేల ఐదు వందల యాభై ఒక్క రూపాయల ముప్పై ఐదు పైసలు మాత్రమే) నోటీసు అందిన తేది నుండి 60 రోజులలోగా చెల్లించవలెను.
స్థిరాస్తి వివరములు : నెల్లూరు జిల్లా, కందుకూరు మండలం, ఉప్పుచెరువు, పిఎంఎవై (యు), వైయస్ఆర్ జగనన్న నగర్, సర్వే నెం.297-3ఎ1, బ్లాకు నెం.సి4, 704 చ.గ.ల మొత్తం బ్లాకు ఏరియాలో 22 చ.గ.ల అవిభాజ్యపు వాటా తో రెండవ అంతస్తులోని 430 చ.అ.ల విస్తీర్ణంతో గల ఫ్లాటు నెం.ఎస్6 శ్రీమతి షేక్ చిన్న మస్తాన్ బీ, భర్త. మౌలాలి గారికి చెందిన భూమి & రెసిడెన్షియల్ ఫ్లాటు యావదాస్తి. ఫ్లాటు నెం.ఎస్6 నకు హద్దులు : తూర్పు : కారిడార్, దక్షిణం : ఫ్లాట్ నెం.5, పడమర : సి3 బ్లాక్, ఉత్తరం : మెట్లు.

19) ఋణగ్రహీత(లు)/తనఖాదారు(లు)/హామీదారు(లు)/సహ-పూచీదారు(లు) : శ్రీమతి షేక్ ఫాతిమా (ఋణగ్రహీత), భర్త. రసూల్, 11-2-1142/2, కోట కట్ట వీధి, కందుకూరు, ఎస్‌పిఎస్‌ఆర్ నెల్లూరు జిల్లా-523105.
డిమాండ్ నోటీసు తేది : 10.05.2024 — స్వాధీనత తేది : 12.08.2024
బకాయి మొత్తం : రూ.3,63,525/- (అక్షరాల మూడు లక్షల అరవై మూడు వేల ఐదు వందల ఇరవై ఐదు రూపాయలు మాత్రమే) నోటీసు అందిన తేది నుండి 60 రోజులలోగా చెల్లించవలెను.
స్థిరాస్తి వివరములు : నెల్లూరు జిల్లా, కందుకూరు మండలం, ఉప్పుచెరువు, పిఎంఎవై (యు), వైయస్ఆర్ జగనన్న నగర్, సర్వే నెం.297-3ఎ1, బ్లాకు నెం.బి11, 608 చ.గ.ల మొత్తం బ్లాకు ఏరియాలో 19 చ.గ.ల అవిభాజ్యపు వాటా తో మొదటి అంతస్తులోని 365 చ.అ.ల విస్తీర్ణంతో గల ఫ్లాటు నెం.ఎఫ్5 శ్రీమతి షేక్ ఫాతిమా, భర్త. రసూల్ గారికి చెందిన భూమి & రెసిడెన్షియల్ ఫ్లాటు యావదాస్తి. ఫ్లాటు నెం.ఎఫ్5 నకు హద్దులు : తూర్పు : కారిడార్, దక్షిణం : ఫ్లాట్ నెం.6, పడమర : బ్లాక్ బి13, ఉత్తరం : బ్లాక్ బి10.

20) ఋణగ్రహీత(లు)/తనఖాదారు(లు)/హామీదారు(లు)/సహ-పూచీదారు(లు) : శ్రీమతి షేక్ కమ్రున్ (ఋణగ్రహీత), భర్త. నయాబ్ రసూల్, 2-69, కోవిలంపాడు, కందుకూరు, ఎస్‌పిఎస్‌ఆర్ నెల్లూరు జిల్లా-523105.
డిమాండ్ నోటీసు తేది : 23.05.2024 — స్వాధీనత తేది : 12.08.2024
బకాయి మొత్తం : రూ.3,07,266.62 పై (అక్షరాల మూడు లక్షల ఏడు వేల రెండు వందల అరవై ఆరు రూపాయల అరవై రెండు పైసలు మాత్రమే) నోటీసు అందిన తేది నుండి 60 రోజులలోగా చెల్లించవలెను.
స్థిరాస్తి వివరములు : నెల్లూరు జిల్లా, కందుకూరు మండలం, ఉప్పుచెరువు, పిఎంఎవై (యు), వైయస్ఆర్ జగనన్న నగర్, సర్వే నెం.297-3ఎ1, బ్లాకు నెం.బి1, 608 చ.గ.ల మొత్తం బ్లాకు ఏరియాలో 19 చ.గ.ల అవిభాజ్యపు వాటా తో గ్రౌండ్ ఫ్లోర్‌లోని 365 చ.అ.ల విస్తీర్ణంతో గల ఫ్లాటు నెం.జి4 శ్రీమతి షేక్ కమ్రున్, భర్త. నయాబ్ రసూల్ గారికి చెందిన భూమి & రెసిడెన్షియల్ ఫ్లాటు యావదాస్తి. ఫ్లాటు నెం.జి4 నకు హద్దులు : తూర్పు : బి2 బ్లాక్, దక్షిణం : బి8 బ్లాక్, పడమర : కారిడార్, ఉత్తరం : ఫ్లాట్ నెం.3

21) ఋణగ్రహీత(లు)/తనఖాదారు(లు)/హామీదారు(లు)/సహ-పూచీదారు(లు) : శ్రీమతి షేక్ షమీమ్ (ఋణగ్రహీత), భర్త. ముంలంగ్, 12-3-46, చెక్కంపాలెం, వెంకట నారాయణ బజార్, కందుకూరు, ఎస్‌పిఎస్‌ఆర్ నెల్లూరు జిల్లా-523105.
డిమాండ్ నోటీసు తేది : 10.05.2024 — స్వాధీనత తేది : 12.08.2024
బకాయి మొత్తం : రూ.4,18,852/- (అక్షరాల నాలుగు లక్షల పద్దెనిమిది వేల ఎనిమిది వందల యాభై రెండు రూపాయలు మాత్రమే) నోటీసు అందిన తేది నుండి 60 రోజులలోగా చెల్లించవలెను.
స్థిరాస్తి వివరములు : నెల్లూరు జిల్లా, కందుకూరు మండలం, ఉప్పుచెరువు, పిఎంఎవై (యు), వైయస్ఆర్ జగనన్న నగర్, సర్వే నెం.297-3ఎ1, బ్లాకు నెం.సి4, 704 చ.గ.ల మొత్తం బ్లాకు ఏరియాలో 22 చ.గ.ల అవిభాజ్యపు వాటా తో మూడవ అంతస్తులోని 430 చ.అ.ల విస్తీర్ణంతో గల ఫ్లాటు నెం.టి1 శ్రీమతి షేక్ షమీమ్, భర్త. ముంలంగ్ గారికి చెందిన భూమి & రెసిడెన్షియల్ ఫ్లాటు యావదాస్తి. ఫ్లాటు నెం.టి1 నకు హద్దులు : తూర్పు : సి5 బ్లాక్, దక్షిణం : ఫ్లాట్ నెం.2, పడమర : కారిడార్, ఉత్తరం : రోడ్డు.

22) ఋణగ్రహీత(లు)/తనఖాదారు(లు)/హామీదారు(లు)/సహ-పూచీదారు(లు) : శ్రీమతి తన్నీరు లక్ష్మీ దేవి (ఋణగ్రహీత), భర్త. రామచంద్ర రావు, 18-35/2, జవహర్‌లాల్ నగర్, ఎల్ఐసి ఆఫీస్, కందుకూరు, ఎస్‌పిఎస్‌ఆర్ నెల్లూరు జిల్లా-523105.
డిమాండ్ నోటీసు తేది : 10.05.2024 — స్వాధీనత తేది : 12.08.2024
బకాయి మొత్తం : రూ.3,06,844.38 పై (అక్షరాల మూడు లక్షల ఆరు వేల ఎనిమిది వందల నలభై నాలుగు రూపాయల ముప్పై ఎనిమిది పైసలు మాత్రమే) నోటీసు అందిన తేది నుండి 60 రోజులలోగా చెల్లించవలెను.
స్థిరాస్తి వివరములు : నెల్లూరు జిల్లా, కందుకూరు మండలం, ఉప్పుచెరువు, పిఎంఎవై (యు), వైయస్ఆర్ జగనన్న నగర్, సర్వే నెం.297-3ఎ1, బ్లాకు నెం.బి1, 608 చ.గ.ల మొత్తం బ్లాకు ఏరియాలో 19 చ.గ.ల అవిభాజ్యపు వాటా తో రెండవ అంతస్తులోని 365 చ.అ.ల విస్తీర్ణంతో గల ఫ్లాటు నెం.ఎస్3 శ్రీమతి తన్నీరు లక్ష్మీ దేవి, భర్త. రామచంద్ర రావు గారికి చెందిన భూమి & రెసిడెన్షియల్ ఫ్లాటు యావదాస్తి. ఫ్లాటు నెం.ఎస్3 నకు హద్దులు : తూర్పు : బి2 బ్లాక్, దక్షిణం : ఫ్లాట్ నెం.4, పడమర : కారిడార్, ఉత్తరం : ఓపెన్ స్పేస్.

తేది : 14.08.2024, ప్రదేశం : కందుకూరు — సం/- చీఫ్ మేనేజర్ & అధీకృత అధికారి, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, కందుకూరు-2 బ్రాంచ్